రామాయణం

# లక్ష్మణుడు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్ధులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.


Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# లక్ష్మణుఁడు

గ్రంథకర్త:

కొడాలి సత్యనారాయణరావుగారు.

పబ్లిషరు:-

**పాలిపేరరాజు,**

ఏలూరు.

శ్రీ పాండురంగ ముద్రాక్షరశాలా ముద్రితము.

**1932.**

సర్వస్వామ్య సంకలితము.)

(వెల రు 0—4—0

# పీ ఠి క.

జగదాదర్శములగు పుణ్యపురుషుల చరిత్రములఁ బఠన మెంతయుసత్ప్రవర్తన మలవఱచి, శశ్వదానందకందమగుమోక్ష సౌధమునకు ఘంటాపథమగు. లోకానుసరణమును, ధర్మ శాస్త్రనిబద్ధమును, సమస్తబుధజన స్తోత్రపాత్రమును నగు, సత్ప్రవర్తనమున నలరి, నవరసమ్ములను లోకమునఁ బ్రదర్శింపఁ జేయుచు, నందు బ్రధానమగు శాంతరసమును ద్విగుణీకృత మొనరిచి; ప్రజలకు సౌఖ్యముఁ గూర్చుటకయి, యెన్ని కష్ట ములనైన వహించి యెట్టకేలకు లోకములకుఁ గల్యాణముల సంధించిన ధర్మమూర్తి శ్రీరామచంద్రుఁడు.

అట్టి శ్రీరామచంద్రునకుఁ దోఁడునీడయయి, శ్రీరా మునితోఁబాటు ననేక కష్టముల కోరిచి, యనన్య సామాన్య సువ్రతాచారపారీణుఁడయి, సమస్త గీర్వాణ మునీన సందోహ జేగీయమానుఁడయి, పవిత్ర ప్రవర్తనుఁడయి, సంశ్రితానంద సంధాయకుఁడయి, స్వకీయదోర్వీర్య విపాటితాఖిలారిమండ లుండయి, సుగుణగణమండనుండయి, సుప్రశస్తయశోవల్లికల నాశాంతములకుఁ బ్రాకింపఁజేసిన మహామహుఁడు సుమిత్రా తనయుఁడగు లక్ష్మణుఁడు.

శ్రీరామచంద్ర పదారవిందసేవన మొనర్చి, తృప్తినందుటయేగాక, నిరంతరము శ్రీరామచంద్రున కనుకూలుఁడయి, దేహమునకు ఛాయవోలెఁ బ్రవర్తించుచు, జన్మము సార్థకముఁ జేసికొనిన గుణశాలి. వేయేల? నిట్టి యుదారశీలుఁ డిట్టి పరోపకారపారీణుఁ, డిట్టిప్రతిభాసంపన్నుఁడు, జగత్తున మఱొక్కఁడు లేఁడని, మాటికి, మున్మాటికి, నిరాఘాటముగ నొక్కి వక్కాణింపనగు.

అట్టి మహనీయుని దివ్యచారిత్రమును బాలబాలికలకు సువేద్యమగునటులఁ దేనెలూరు తీయనగు చక్కని శైలిలో రచించిన శ్రీయుత కొడాలి సత్యనారాయణరావుగారి మేథాపటిమ యెంతయుఁ బ్రశంసార్హము; గాన, నిట్టిపుస్తకములఁ బ్రచురించు మహాశయులకును, విశేషించి రచయితలకును; మిక్కుటమగు ప్రోత్సాహముఁ గల్పించి, తమ తమ పాఠశాలలలో నుపయోగించునటులఁ దగిన శ్రద్ధ వహించుటకు విద్యాశాఖాధికారు లెంతయుఁ బ్రార్థితులు.

ఏలూరు,
20—10—32.

ఇట్లు,
అద్దేపల్లి కుటుంబరావు,
ముక్తిమార్గప్రదాయిన్యాది గ్రంథకర్త.

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః

# లక్ష్మణుఁడు

భక్తాగ్రగణ్యుండగు లక్ష్మణునిదివ్యచారిత్రమును బ్రత్యేకముగాఁ బఠించుటవలన మనము నీతుల ననేకము గ్రహింపవచ్చును. దైవభక్తి, కార్యదీక్ష, దీనజనరక్షణము, స్వార్థత్యాగము, పరోపకారపారీణత, విశ్వసేవాపరాయణత్వము, సత్యవాక్పాలనము, నిరాడంబరము, పరనారీ విముఖత్వము, మున్నగు సద్గుణములకన్నిఁటికి నాదర్శపురుషుఁడు లక్ష్మణుఁడు. వాని జీవితము వరుసగా నెఱుంగుట మేలుతరము.

కోసలదేశమున కయోధ్యరాజధాని. అయ్యది పన్నెండు యోజనముల నిడివియు, మూఁడుయోజనముల వెడల్పును గల పట్టణరాజమై యెత్తైన మేడలతోడను, విశాలములగు రాజబాటలతోడను, సుందరములగునుద్యానవనంబులతోడను, సుగుణగణ విరాజితులగు రాజకీయోద్యోగులతోడను, ప్రభుభక్తిపరాయణులగు జనులతోడను విలసిల్లుచు సరయూనదీ ప్రాంతమునఁ దనరారుచుండును. అయోధ్యానగరమునే సాకేతపురంబనియుఁ బిలుతురు. కోసలదేశమున కధిపతి దశరథుండు. ఈతండు సూర్యవంశములోనివాఁడు. ఈతని వంశమునకుఁ

దొల్లిఁటిపురుషుండు రఘుమహారాజగుటచే రఘువంశజుఁడని కూడ వ్యవహరింపఁబడుచుండెడివాఁడు. భాగ్యభోగములెంతగ నున్నను బుత్రసంతాన విహీనత్వ మద్ధరాధీశుని విచారార్ణవమున ముంచివైచినది. సంతానప్రాప్తికై యెన్నియో కష్టములనుభవించెను. ఎంతమంది దేవతలకో మ్రొక్కుకొనియెను. కాని కార్యసాఫల్యమును గాంచలేదు.

చివఱకుఁ బెద్దల సలహా ననుసరించి, విధ్యుక్తముగఁ బుత్రకామేష్టి నొనర్చి శ్రీమన్నారాయణుని ప్రేరణంబున నొక దివ్యపురుషుండు తెచ్చియిచ్చిన పాయసాన్నంబును దనభార్యల కొసఁగి, వారివలన శ్రీరామ భరత లక్ష్మణ శత్రుఘ్నులను నలువురు నందనులఁ బడసి కృతకృత్యుఁ డయ్యెను. నాఁటి నుండి యమ్మహాత్ముఁడు పొందుచుండెడి యానందమునకు మేఱలేదు.

మన కథానాయకుఁడగు లక్ష్మణుఁడు మూఁడవవాఁడు. ఆతం డాశ్లేషానక్షత్ర కటకలగ్నమున జన్మించెను. లక్ష్మణ శత్రుఘ్ను లేకమాతృ గర్భజనితు లయ్యును లక్ష్మణుండు శ్రీరాముని, శత్రుఘ్నుండు భరతుని విడనాడకుండెడివారు. అంతమాత్రముచే వారిలోవారి కైకమత్యాభిమానములు లేవని తలంపరాదు. అట్లుండుటకుఁ దగిన కారణము లనేకములుగా నున్నను మీబుద్ధికౌశల్య మభివృద్ధిఁ జెందినకొలఁదియు మీరే గ్రహింపఁగలరు. కాన, మన కావశ్యకములైన విషయము

లను మాత్రమే తెలిసికొందము. శ్రీరామచంద్రునితోఁ బాటు లక్ష్మణుండును జననీజనకుల ప్రోత్సాహము వలనను; గురువుల యనుగ్రహము వలనను, దన బుద్ధికౌశల్యము వలనను, తనశ్రద్ధాభక్తులయాధిక్యమువలనను నచిరకాలముననే సమస్తవిద్యలను,సకలకళలను నేర్చెను. జననీజనకులయొక్కయు, బంధువర్గముయొక్కయు, విశేషించి ప్రజలయొక్కయు మన్ననలకుఁ బాత్రుఁడై యిట్టిసద్గుణశాలిఁగన్న యమ్మయొక్క జన్మమేజన్మమనెడియశమార్జించుచు,నందఱిచే సతిగారాముగాఁ జూడఁబడుచు దినదినాభివృద్ధిఁ గాంచుచుండెను.

[2]

గాధేయసవన రక్షణార్థమై దశరథుండు శ్రీరామచంద్రుని విశ్వామిత్రునివెంట నంపినపుడు తండ్రియానతిపై లక్ష్మణుఁడుఁగూడ రామునకు బాసటగా వెడలెను. విశ్వామిత్రు ననుగ్రహముచే రాముండు గఱచిన ధనుర్విద్యారహస్యంబుల నన్నిఁటిని లక్ష్మణుఁడును దనకుశాగ్రబుద్ధిచే నలవడఁజేసికొనియెను. జ్ఞానోపార్జనాసక్తులగువారు గురుసకెట్టిశ్రమమును గలుగనీయరు. చెప్పినదే మఱలమఱలఁ జెప్పవలసిన యావశ్యకత లేదు. నేర్చినది మఱచిపోవుట యను యుండదు. విద్యలఁబడయు వేళలందు ధ్యానము మఱియొకవంకకుఁ బోనీయరు. సల్లక్షణోపేతులని యనిపించు కొనెడివారి లక్షణము లివ్విధంబుగా నుండును. విశ్వామిత్రుని వెంటఁ దిగ

గడి యన్నిప్రదేశములయందుఁ గల విచిత్రములఁ గాంచుచుఁ, దెలియనివానిఁగూర్చి తెలిసికొనుచు శ్రీరామునితోఁ బాటు తానుఁగూడ ముదంబందుచుండెను. కొంతసేపటికి సవనప్రదేశమును జేరి గాధేయుఁడొనర్చు క్రతువునకంతరాయములఁగల్గించుచున్న దుష్టదానవియగు తాటకను శ్రీరాముఁడు బాహువుల సత్తువ సమయంబును గనిపెట్టి తన పరాక్రమాద్భుతంబును గాధేయుండు హర్షించునటులఁ దానును శ్రీరామమూర్తికి సాయపడి ధనుర్విద్యఁ బ్రదర్శించెను. మఱికొందఱు రక్కసులు వీని బాణప్రహరణములచే జమునింటికతిథులుగా నడచిరి. గాధినందనుని క్రతుదీక్షను నిర్విఘ్నముగా నెఱవేఱ్చుట యందు రామునితోఁ బాటు తానుఁగూడ సహాయపడియెను. లక్ష్మణుండు ధనుర్విద్యానైపుణ్యతయందును, బాహుబలంబునందును, పెద్దలయాజ్ఞను నిర్వహించుటయందును, కౌశికనందనుని మెప్పుల ననేకములుగాఁ బడసెను.

లక్ష్మణుఁడు శ్రీరామచంద్రుని సాహచర్యములభించినందులకుఁగాను విశేషప్రాముఖ్యత వహించిన ప్రదేశముల నన్నిఁటిఁ ద్రొక్కిచూచెను. ఆ యా స్థలమాహాత్మ్యముల గ్రహించెను. పవిత్రంబులగు నదీనదంబుల మునింగెను. దేవతలగాథల నెన్నిఁటినో యెఱింగెను. మహానుభావుల నెందఱినో దర్శించెను. ఎన్నియో యాశీర్వచనములఁ బడసెను. విశ్వామిత్రు నానతిని సీతాస్వయంవర విలోకనార్థమై మిథిలా

నగరంబున కరుగుచుఁ దోవమధ్యంబున నహల్యాశాపవిమో చనప్రదర్శనమును దిలకించి, గౌతముని దర్శించి, యాశీస్సులఁ బడసి మిథిలకుఁజేరి యా పురవైభవంబులకు హర్షించి, శ్రీరామ మూర్తి హరధనుర్భంగముఁ గావించుట నవలోకించి, యన్న గారితోఁబాటు తానుఁగూడ కుశధ్వజుని తనయ యగు నూర్మి ళాదేవిని బరిణయమై, యయోధ్యానగరంబునకు మఱలివచ్చు నపుడు శ్రీరాముఁడు పరశురాముని గర్వంబూడ్చుటఁ గనుఁ గొని సార్థకజన్ముం డయ్యెను.

[3]

పదాపడి కొలఁది దినంబులకే శ్రీరామునకుఁ బట్టముఁ గట్ట నిశ్చయించి, దశరథుండు సకల సన్నాహంబులు చేయింప విధినిర్ణయముచేఁ గలిగిన పట్టాభిషేకభంగవార్తల నెఱింగి పినతల్లియగు కైకమనంబును వ్యర్థముచేసిన మంథరను; స్వార్థ పరత్వముచే ముందువెనుకలఁ బరికింపక మంచిచెడుగులరయక ముదిమిఁగడుపుచున్న తండ్రిగారిమదికిఁ జాంచల్యముఁ గలిగించి విచారార్ణవమున ముంచిన కైకను; శ్రీరామారణ్యవాసమున కును, భరతపట్టాభిషేకమునకును ననుమతించిన తండ్రిగారిని తగురీతి శిక్షింపవలెనని ధనుష్పాణియై తన సహజక్రోధస్వభా వమును వెల్లడిఁ జేయుచుండెను. అంతమాత్రముచేత మనము వానిని దుర్మార్గునిఁగా భావింపఁజనదు. మానవాలాకృతము

లుగా నుండవలసిన సుగుణములన్నియు శ్రీరామునియందు మూర్తీభవించియుండ, లోకకళ్యాణముకొఱకై యవతరించి నట్టులఁ బెద్దలవలన వినియుండ, శ్రీరామచంద్రుఁడు ప్రభు వగుచో రఘువంశమునకుఁ బేరు ప్రతిష్ఠ లినుమడింపఁగలవని నమ్మియుండ, సకల భోగంబుల విడనాడి, బంధువర్గమున కెంతయు దవ్వయి, జటావల్కలధారియై పదునాలుగేండ్లరణ్యవాసముఁ జేయవలసి వచ్చెనే యనెడి పరితాపమే సౌమిత్రి నటులఁ జేసినది. శ్రీరామచంద్రుని శాంతవచనామృతవృష్టి లక్ష్మణుని క్రోధానలమును జందనశీతలముగఁ జేసివైచినయది.

సకల సద్గుణగణసాంద్రుఁడును, వైభవపరిహాసితసురేంద్రుఁడును, సీతానయనచకోరచంద్రుఁడును నగు, శ్రీరామచంద్రుని చరణసేవలేని క్షణ మొక కల్పముగఁ దలఁచి, బుద్ధివిశాలుండగు, సుమిత్రాతనూజుఁడు కేలుదోయి ఫాలమునఁ గీలుగొలిపి, భక్త్యతిశయమున వినయవినమితుఁడయి, "గుణధామా! పరభీమా! నతసోమా! రఘురామా! జటావల్కలధారివయి, నీ వరణ్యములఁ గందమూలములఁ దినుచుఁ గష్టములఁ గుడుచుచుండ, నీ పదరజోలేశమునైనఁ బోలని నేను; నీవు లేని యీ సాకేతపురముననుండి, దివ్యభోగముల ననుభవింతునా! అగ్రజా! నీవు లేని యీ సాకేతపురమున నివసించుటకంటె, నధోలోకమునఁ గ్రిమికీటకాది జన్మముల సంచరించుటయే మేల్తరము; అటుకాదేని నీ పదసేవనమును

నీ దివ్యరూపసందర్శనమునఁ గాలముఁ గడుపుట మేల్తమము. సకల మునిజనజేగీయుఁడగు గాధేయుఁ డొకపరి నాతో నీదగు తత్త్వముఁ బ్రబోధించి, లక్ష్మణా! రాము నెడఁబాయక, సంతతము నీతని వచోబద్ధుఁడవుకమ్ము. శ్రీరామచంద్రునికృపకు నీవు పాత్రుఁడవగుము, కృతార్థుఁడవయ్యెదవు" అని నుడివెను. గుణధామా! రామా! నన్నుఁ గృతార్థునిఁగ నొనరింప సమ్మతము కలదేని, నీవెంటఁ గొనిపొమ్ము. నీ చరణదాస్యమొనర్చి కృతార్థుఁడనయ్యెద" నని పలికినంత, రాముఁడు లక్ష్మణుని భక్తివిశేషమునకుఁ బ్రమోదాశ్చర్యములనంది, విపినవాసమునకు వెంటఁ గొనిపోవ నిష్టపడి "లక్ష్మణా! నీవు నావెంట నచ్చుట కెట్టి యభ్యంతరమును లేదు. మీ యమ్మయానతిఁ గూడఁ గొనిర" మ్మని పలుక శ్రీరామానుమతికొంతయు నుప్పొంగి నిజజనని యనుజ్ఞకై వెడలెను.

(4)

సుమిత్రను గనుఁగొనెను. నమస్కరించెను. తన కోరికె నివేదించెను. అంపుటకై పట్టుదలఁబట్టెను. లక్ష్మణుని సుగుణంబుల బాగుగా నెఱింగినదగుటయు శ్రీరామునియెడ నామెకుఁగూడ నపారమగు భక్తి కలదగుటయు, లక్ష్మణుని కోర్కె కొంతమాత్రమును వ్యతిరేకముగా మాటలాడలేదు. మీఁదు మిక్కిలి "నాయనా! లక్ష్మణా! శ్రీరామచంద్రునిఁ

దండ్రిగను, జానకీదేవిని దల్లిగను నరణ్యమునే యయోధ్యగను జూచుకొని నీ సుగుణపుంజముల నభివృద్ధిఁ జేసికొనుము. మఱియు శ్రీరాముండును జానకియు సామాన్యులు కారనియు, లక్ష్మీనారాయణులీరూపంబుగా నవతరించిరనియుఁ బలువురి వలనఁబలుమాఱులు వినియున్నవాఁడవు కాన నప్రయత్నముగాఁ బూర్వజన్మ సుకృతంబుచే లభించిన లక్ష్మీనారాయణులసేవ నేమఱక జన్మసార్థకముఁ గావించుకొమ్ము. మాయందఱికంటె నీవే వేయిమడుంగులు ధన్యాత్ముఁడవు గాన నీకింతగాఁ జెప్ప వలసి వచ్చినది. తనయా! మఱియొక రహస్యము. శ్రీరామ నిష్క్రమణానంతరము వాని వియోగమును భరింపఁజాలక నీతండ్రిగా రేమగుదురో; మాయవస్థ లెట్లుండునో; నేనెచట నుందునో చెప్పఁజాలక యుంటిని. కాన మేము శాశ్వత బంధువులమని నమ్మక శాశ్వతానందదాయకమగు మార్గమున నడువు" మని హితంబులఁ గఱపె.

తల్లి చెప్పిన హితంబులను గురూపదేశంబులుగా గట్టిగాఁ గొంగున ముడివైచుకొని సీతారాములతో వనంబులకు బయలుదేఱెను. లక్ష్మణుండు తల్లియానతిఁ బొందితిఁ గదా! యని మిన్నకుండెనా! లేదు. తండ్రిగారి యొక్కయుఁ బెదతల్లుల యొక్కయుఁ, బురజనుల యొక్కయు ననుమతిఁ గొనెను. లక్ష్మణుని వియోగమునుగూర్చి నాతనవధువగు ఊర్మిళయే విచారింపక సంతసమున వీడ్కొల్పఁ దదితరులఁ గూర్చి మనము సంశ

యుఁపనేల ? ఎల్లఱును లక్ష్మణుని స్వార్థత్యాగమును, పట్టుదలను గొనియాడిరి. లక్ష్మణుని జన్మమే జన్మమని పొగడిరి.

రాజమందిరమునుండి స్యందనారూఢులై వెడలిన సీతారామలక్ష్మణులు నాఁటి రాత్రి కెక్కడ విశ్రమించిరో యచటికే నియమితకాలమునకు నిద్రాదేవి వచ్చి లక్ష్మణుని నావహింప నాతండాగ్రహమున "నో దేవతా! నేనస్వతంత్రుఁడను. నాశరీరము శ్రీరామచంద్రుని సేవార్థమై ధారవోసి యున్నాఁడ. పదునాలుగేండ్లు నన్ను విడిచి యూర్మిళాదేవి యొంటిగా నుండనున్నది. నాయర్ధాంగలక్ష్మి యగుటచే నిన్ను విశ్వసించి నాకు బదులుగాఁ దాను నీకు స్థానమీయఁగలదటకుఁబొమ్ము. నేను సుఖముగాఁ దినుటకుఁగాని, నీకు లొంగిపోవుటకుఁ గాని, నిన్నుఁ బూజించుటకుఁ గాని, లాలించుటకుఁ గాని యొంతమాత్రమువలనుపడదు. నీకును నాకును యేనాఁటి కేనిఁ బునస్సమాగమ మహాభాగ్యము సంప్రాప్తమైనచో నప్పటి పరిస్థితుల ననుసరించి చూచుకొందము లె"మ్మని పలుక నద్దేవియు శ్రీరామచంద్రుని సేవార్థమగుటచే సంతసంబున నట నుండి వెడలి, యూర్మిళాదేవి నావహించెను. ఈ విషయమును గూర్చియే "యూర్మిళాదేవి నిద్ర" యనెడి పేరుతో నొక పాటఁ బాడెదరు. లక్ష్మణుండు గమ్యస్థలంబుఁ జేఱువఱకు మార్గమున నచ్చటచ్చట నాశ్రమముల నేర్పఱచుకొని యాకలములఁ దినుచు భగవద్ధ్యానతత్పరులై మోక్షమార్జింపఁ గృత

నిశ్చయులైన మహాత్ములెల్లను శ్రీరామచంద్రుని కొసంగెడి స్వాగతములలో, సన్మానములలో, విందులలో నన్నగారితోఁ బాటు భాగంబుఁ బంచుకొనుచు శ్రీరామసేవాతత్పరుండై విలసిల్లుచుండెను.

[5]

సీతారామలక్ష్మణులు దండకాటవిఁ జేరినంతనే లక్ష్మణుఁ డొడలు దాఁచుకొనక నివాసయోగ్యంబగు కుటీరమొండు నిర్మింపఁదలంచి యా యరణ్యాంబాతయుఁ గలయఁదిరిగి పర్ణాదుల సేవించుకొని వచ్చి చక్కని పర్ణశాలయొం డేర్పఱచెను. ఆశాలానిర్మాణ చాతుర్యమునకుఁ గౌసలేయుఁడుండిన ముదంబునకుఁ బారములేదు. లక్ష్మణుండుండిన పొగడ్త లిస్సియని చెప్పఁజాలము. సద్గుణగరిష్ఠులగువార లిట్టి పొగడ్తల కుబ్బి తబ్బిబ్బుకారు. ఒరులతోఁ జెప్పుకొనరు. బిరుదుల కాసింపరు. మోక్షపదవికంటె నెక్కుడున్నతపదవి కలదని విశ్వసింపరు.

లక్ష్మణుఁ డాయడవిఁ బ్రవేశించినదాది నిరశనవ్రతాన లంబనుఁ దగుటకుఁగూడ యవకాశముఁ గలుగఁజేసికొనియెను. నియమితవేళలకు ఫలాహారముల సేకరించుకొనివచ్చి సీతారాముల కర్పించుచు సీతారాములను గంటికిఱెప్పలవలె సంరక్షించుచుండెను. ఒక నిముసమేనియు సీతారాముల నేమఱి యుండక వారి మన్ననలఁ గనుచున్న లక్ష్మణుని సుగుణగణములఁ బొగడ నలువకగునా! లేక చిలువకగునా!

ఒకనాఁడయ్యరణ్యములో నొకచో నాకాశమునుండి యాధార రహితమైన ఖడ్గంబొక్కండు వ్రేలాడుచుండ లక్ష్మణుఁ డద్దానిఁ గైకొని యటఁగల ఫలవృక్షముల చుట్టుఁగల పొదల ఛేదించుచుండెను. ఈ కృత్యమును జూచుచున్న ఋషిపుంగవు లావిధంబునఁ జేయవలదని తెలుపుచు నటనుండి కొండొకచోటికిం గొనిపోయి యట నొక పొదను జూపి యద్దాని ఛేదింపుమన నాతం డట్లుసేయ నందుండి ధారాపాతముగ రక్తముఁ గురియుచుండెను. లక్ష్మణుండు తానేదియో దోసమొనర్చితి ననియు, నయ్యది మునీంద్రులు కొందఱుచేసిన మోసమనియు సందియంబంది శ్రీరామున కీయుదంత మెఱింగింప నాసమయంబున కచట శ్రీరాముని దర్శింపఁ జనుదెంచిన మహర్షులు కొందఱు రామా! లక్ష్మణుని దోసం బిందెంత మాత్రమును లేదు. శూర్పణఖ కుమారుండగు జంబుకుమారుండు మాయావేషధారియై యుండుడాఁగి మమ్ములఁ బరిపరివిధంబుల బాధింపుచుండుటచే నాబాధానివారణార్థమై లోకత్రయైకవీరుండుగాన మేమే యొకనెపముపొదఁజూపించి దానిఛేదింపుమని లక్ష్మణునిఁ గోరి యటులఁ జేయించితిమి. అందువలన నెట్టి పాపంబును నంటఁజాలదు. అని తెలిపి సౌమిత్రియొక్క సంశయమును నివారించిరి.

కుమారుని వధ నాలించిన శూర్పణఖ రామలక్ష్మణుల కెట్టులేనిఁ బ్రతిక్రియ నొనరింప నిశ్చయించుకొని కామరూపి.

గోరై వచ్చి రాముని మోహించినంత; నాతండు లక్ష్మణుఁ డొంటరిగానున్నాఁడు కాన వానియాచించి యభీష్టమును బడయుమని పలుక నటులనే లక్ష్మణునికడకుఁ జనుఁదెంచి తన మనోభిప్రాయ మెఱింగించెను.

" దుష్టరాక్షసీ ! పిన్నపెద్దల తారతమ్యములేక, యోగ్యతా యోగ్యతల విచారింపక, శ్రీరాఘవేంద్రునితత్త్వ మెఱుంగక వావివరుసల నెన్నక, మతసంప్రదాయముల గుర్తింపక, మావిపినావాసోదంతమును దెలిసికొనక నందినజుట్టును లేకున్నఁగాళ్లను బట్టుకొనియెడి నీచందముల నెఱుంగనని నీ మాయవేషముల గుర్తింపఁజాలనని, నీరాకకుఁ గారణము నేఁదెలిసికొనఁజాలనని, మా యన్నగారికడ నీవు చూపుచున్న యభినయములకుఁ బ్రతిఫలముఁ జూపఁజాలనని, నినుఁజూచి నంతనే భ్రమపడి నీకులొంగిపోవుదునని గంపెడాశతో వచ్చితివి. కాని నీయాట లిటసాగనేరవు. రఘుకులాన్వయులనిన నేకపత్నీవ్రతస్థులు, సత్యపథగాములు, పరవనితాపరాఙ్ముఖులు దుష్టపథానువర్తనులకుఁ దగినరీతి బుద్ధులఁ గఱపెదరు. సదాచారముల ననుష్ఠించువారి ననేకవిధంబులఁ గనిపెట్టెదరు. మావంశాచారములకు విరుద్ధముగాఁ బ్రవర్తింతుమని యెన్నటికిని దలంపకుము. మర్యాదగా వెడలిపొమ్మని హితంబుఁ గఱపెను. కాని వానిహితంబులన్నియు బూడిదలోఁబోసినపన్నీరు చందమయ్యెను.

శూర్పణఖకుఁ గోపము వచ్చినది; తన రాక్షస కృత్యము లచే లక్ష్మణుని డలఁగొట్ట నుద్యమించెను "ఇఁక నీరాక్షసిని క్షమించుట పని" దని నిశ్చయించి కరంబున నలంకరించియున్న ఖడ్గముచే నాపి ముక్కు సెవులఁ గోసి "యిదే నీ మనోభీష్ట మీడేర్చితిఁ బో" మ్మని సాగనంపెను.

(6)

శ్రీరాముని కార్యార్థమై పాల్గొనిన వారెల్లరు నప్రతిమాన శౌర్యముఁ గలవారే. తమపేరు ప్రతిష్ఠల నిలుపుకొనిన వారే. శ్రీరామమూర్తి వలనఁ బొగడ్తల నందినవారే. అందఱును బ్రతిఫలాపేక్షా రహితులే. స్వామిభక్తి పరాయణులే. రాముఁడే భగవంతుఁడనియు, నతఁడే ముక్తిప్రదాతయనియు నమ్ముకొనినవారే.

అట్లగుటఁజేసి తత్కథాకాలమునాఁటి యేమహానీయుని చరిత్రమును మనము బఠింపవలయుననినను, యే పతివ్రతా మతల్లియొక్క యుత్తమ జీవితమును వినఁ గుతూహలపడినను శ్రీరామకథా సందర్భములఁ గొంతవఱకు స్మరియించినఁ గాని మనకుఁ దేటతెల్లముకాదు.

శూర్పణఖ తనకుఁ గలిగిన పరిభవముఁగూర్చి రాక్షస కుల నాయకుండును, తన సగ్రజుండును నగు దశకంఠునకు విన్నవింప;నంతశ్రీరామలక్ష్మణులకుఁదగిన ప్రాయశ్చిత్త మొనర్ప

నిశ్చయించి జానకీదేవిని హరించినఁ గాని, తమ కడుపుమంట చల్లాఱదని యెఱింగి యాదులకోక పన్నుగడఁ బన్నిరి. ఆపన్నుగడ కనుకూలముగనే యొకనాఁడు రావణుఁడు తన మేనమామ యగు మారీచుని రావించి "మాయలేడివై సీతారామలక్ష్మణుల భ్రమపెట్టి యెట్టులేని రామలక్ష్మణులఁబర్ణశాలయం దుండకుండునటులఁ జేయుమని ముదల నొసంగినంత మారీచుండు విష్ణుప్రభావమును బలుమాఱులు వినియున్నవాఁడగుటఁ జేసియు, శ్రీరాముఁడు శ్రీమన్నారాయణమూర్తి యొక్కయవతారమేనని విశ్వసించినవాఁడగుటఁ జేసియు, శ్రీరామచంద్రమూర్తి బాహుబల మించుక చవిఁజూచిన వాఁడగుటఁ జేసియు శ్రీరామునితోఁ బగవలదని యనేక విధంబుల రావణునకు హితంబుఁ గఱపె. రావణుఁడు వినలేదు. చివర కాదనుజేశ్వరుని నిర్బంధముచే బంగరు లేడియై బర్ణశాల సమీపమునఁ దిరుగుచుండ ధరాజాతయగు సీత యాలేటియొక్క రూపరేఖావిలాసంబుల కచ్చెఱువంది యెట్టులేనిఁదన కాలేడిని దెచ్చియిమ్మని శ్రీరాముని బలవంతపెట్టెను. లక్ష్మణుఁడు కురంగముయొక్క నిజపరిస్థితులఁ దెలిపెను. కాని లాభము లేకపోయెను. రాముండాహరిణముఁ బట్టుకొనిరా నెడలెను. హరిణ మారాముని యడవి యంతయుఁ ద్రిప్పి విసిగించుటచే యయ్యది మోసకృత్యంబని యెఱింగి శితబాణం బొక్కండు ప్రయోగించి

అంత మాయామాకురంగ వేషధారి యగు మారీచుండు రాముని కంఠస్వరముతో "హా లక్ష్మణా" యని బిగ్గఱగ నఱచెను.

ఆ కేక వీనులఁబడినంత మాత్రమున సీత భయమందినది. లక్ష్మణుఁ "డమ్మా! ఆ కేక రామునిది కాదు. త్రిలోకపాలకుండగు వాని కెట్టియాపదయు రానేరదు. ఇది భీకరారణ్యము. రక్కసులకు నివాసము. ఇచ్చో వారాడినది యాటగను పాడినది పాటగను బరిణమించును. వారే మనల మోసపుచ్చుటకై యిట్టి దారుణ కృత్యంబుల సలుపుచుందురు. తల్లీ! ఆ లేడి నిక్కమైనది కాదు. రాక్షసులు కామరూపులు. తలఁచుకొనిన వేషమును ధరియిం పఁగలరు. ఈ విషయమును నేను తొలుతనే విన్నవించితి. కాని యన్నగారు నా మాటఁ బాటింపరైరి. ఐనను వారి శక్తి సామర్థ్యములు బాగుగా నెఱింగినవాఁడ నగుటచే నెక్కుడుగా నడ్డగింపనైతిని. భూపుత్రీ! ఇందులకై నీవంతగా భీతి నొందఁ బనిలేదు. ధైర్యంబు వహింపు" మని పలికెను. సీత కారాటము హెచ్చుటచే లక్ష్మణుఁడు వచియించిన వాక్యములఁ బాటింపక "మఱదీ! లక్ష్మణా! రామచంద్రుఁడు మున్నెన్నఁడైన నిట్టివిపరీతపుఁ గేక వైచెనా? మన్నాథుం డేదియో విపత్తు నంది యున్నాఁ డిది నిక్కంబు. వేగముగాఁ బోయి మీ యన్నగారికి సహాయపడు" మని మాటిమాటికి బ్రతిమాలఁ దొడంగెను.

"తల్లీ! నేనెంతగా నిక్కము వచియించినను నామాటలఁ బాటింపవయ్యె. ఇటనుండి కదలుట కన్నగారి యాజ్ఞ

లేదయ్యె. ఆజ్ఞోల్లంఘన మొనర్చినచో నన్నగారి చీవాట్ల ననుభవింపకఁ దప్పదయ్యె. అమ్మా! నేనునీయాన నతిక్రమించు చుంటిననియాగ్రహింపకు" మని వినయపూర్వకముగాఁబలికెను.

ఈతడవ జానకీదేవి కాగ్రహము మిక్కుటముగా వచ్చినది. "ఓరీ! దుర్మార్గుఁడా! తొల్లి యొక ఖలుండొనర్చిన విధంబున నన్నగారి మృతికొఱకై నిరీక్షించి యుంటివా! అన్నగారు గతించినచో నన్ను నీ యాలిగాఁ గైకొనఁ జూచుచుంటివా! అదియంతయు నడియాసగా నిశ్చయించుకొనుము. మహాపాతక హేతువనిమైన సంశయింపక, బలవన్మరణమునకైన సిద్ధపడి యెదఁ గాని నీకు నేనెన్నఁటికిని లొంగను. అన్నగారి సంరక్షణమున కేగఁదలఁచితివా వేగంబుగాఁ బొమ్ము. లేదా! నీ కుటిల ప్రవర్తనమునకుఁ దగిన ప్రాయశ్చిత్తముఁ గావింతునని తీవ్రముగాఁ బలికెను.

జానకీదేవి పలుకులు లక్ష్మణునకుఁ గర్ణకఠోరములై గత్యంతరముఁ గానక చెవులుమూసికొని "హరిహరీ! నేఁ డెట్టి దుర్దినము? పతివ్రతాతిలక మననొప్పు వదినెగారి నోటివెంట నెట్టివిపరీతవాక్యంబులు వినవలసివచ్చినది. ఆ విధాత నాఫాలతలంబున నిట్టియపనిందల నందుమని వ్రాసెఁగాబోలు" నని యోచించుచుఁదనలో "లక్ష్మణా! ఇట్టిదారుణవాక్యంబులవినుట కొఱకా యింతకాలమునీప్రాణముల బిగ్గపట్టుకొంటివి? ఇంక నేని నీజీవంబుల విడువవేమి? నీదుస్థితిఁ దిలకించియేమహానీయుఁడైనఁ

గఠినతర శాపవచనమొందు వినవఁ డేమి? తలనెత్తుకొని యింక నీధాత్రీతలంబున మోడిబ్రదుకు బ్రదుకవలెనని యాశ యున్నది కాఁబోలు!" నని తన్నుఁదా నిందించుకొని జానకీదేవి దిక్కఱయి గడగడవడఁకుచు శిరంబు వంచుకొని "తల్లీ ! ఇంతటిదాఁక తనయునివలెఁ జూచి నేఁడిటులఁ బలుకుట కాలదోషమో లేక నా ప్రారబ్ధమో గ్రహింపఁజాలకున్నాఁడ. భీకరారణ్యంబున, రాక్షసులు తిరుగుచోట, నొంటిగా నెటుల విడిచి పోవుదునా యని సందేహించి యందువలనఁ గలుగు కష్టంబులను గూర్చి తెలిపితిని గాని యింతలో నింత వాటిల్లుటెఱుంగనైతి. జననీ ! శ్రీరామచంద్రునియాజ్ఞ నిరాకరించిన వాఁడ నగుచున్నందులకుఁ దగుఫలితము వానివలననే పొందెదఁ గాక. నేను కుటిలస్వభావమున మెలంగుచుంటిననిగదా నీవభిప్రాయపడితివి ? ఒకవేళ నట్టి యుద్దేశమే నాకున్నయెడల భగవంతుఁడును నాకుఁ దగు శిక్ష విధించుఁగాక. మఱియు, నా కడసారి విన్నప మాలింపవలయును. ఈ యడవి యంతయు రాక్షసావృతమైనది. అందుచే జాగరూకత యావశ్యకము. నే నిట నొక గీఁటు గీయుచుంటి" నని యాపె నిలిచిన ప్రదేశమునకుఁ జుట్టు నొక గీఁత గీచి "జననీ ! ఈ గీఁటునుమాత్రము నీవు దాఁటవలదు. నే నింకఁ బోయెద" నని పలికి యటనుండి వెడలుచుఁ దరులతో, గిరులతో, ఝరులతో, మునివరులతో "భూపుత్రిని, జనకమహారాజుగారాబంపుతనయను, దశరథేశ్వ

రుని పెద్దకోడలిని, శ్రీరామునిధర్మపత్నిని, సతీశిరోమణిని, ముల్లోకజననిని యీ మహాదారణ్యంబున మీయండటి యండఁ జూచుకొని, యొంటిగా విడిచి మా యగ్రజుని గొనివచ్చుటకై వెడలుచున్నాఁడ నీయమ్మ కెట్టి యాపద రాకుండఁ బాలింప వలసిన బాధ్యత మీదియేసుమీ" యని మొఱవెట్టెను.

సుగుణాన్వితులకుఁగూడనప్పుడప్పుడపనిందలు నెత్తిపైఁ బడుచుండును. అట్టివానికి ధీరోదారులగువారు జంకరు. నిజానిజముల వెల్లడిసేయు భారమంతయు భగవంతునిపై మోపి వాని తీర్మానమునకై నిరీక్షించుచుందురు. సౌమిత్రి సహజ క్రోధస్వభావుండయ్యు, జానకీదేవికిఁ దగిన సమాధానముఁ జెప్పఁగల సమర్థుండయ్యు, నామెయెడఁ దిరస్కారభావమును జూపించెనా ? లేదు. తనకుఁ దానే దుఃఖించెను. తనకుఁ దానే నిందించుకొనియెను. ప్రస్తుత కాలపరిస్థితుల ననుసరించి చూచి నచో నీ విషమావస్థ యేరూపంబుగాఁ బరిణమించెడిదో ?

[7]

లక్ష్మణుఁ డతి త్వరితకాలములో శ్రీరామచంద్రుని గలిసికొనియెను. నడచినవృత్తాంతమును రామునకు నివేదించెను. రాముఁడు సీత నొంటిగా విడిచి వచ్చినందుల కెంతయు నుందలించెను. ఈలోఁగా నేమైనఁ బ్రమాదము వాటిల్లెనేమో యని యిరువురును భయమందిరి. త్వరితగమనమునఁబర్ణశాలకుఁ

జేరిరి. పర్ణశాల నిశ్శబ్దముగానుంటఁగనుఁగొని, లోననంతయుఁ గలయ వెదకి, యాతురత హెచ్చ నా యరణ్యమంతయుఁ దిరిగిరి. పరిసరప్రదేశము లన్నియుఁ జూచిరి. గిరుల గాలించిరి. నదీనదంబులఁ బరికించిరి. గుహాలయందు వెదకిరి. సీతాసతిజాడ తెలుసును దెలియుటలేదు. అన్నదమ్ము లిరువురును బొందుచున్న విచారమున కంతములేదు. అన్నగారు సీతాదేవియొక్క వియోగమును భరియింపఁజాలక నేమగుదురోయన్న భయము చేతను, సీతాదేవియెడఁ దనకుఁగల భక్తిచేతను, దన మనంబున దుఃఖమెంతగాఁ బొంగి పొరలి వచ్చుచున్నను లోలోననే యడంచుకొని యన్నగారి హృదయంబున కెట్టులేని శాంతిఁ జేకూర్పవలయునని యూఱటవాక్యముల నెన్నిఁటినో చెప్పుచుండును. ఇంక నట వెదకుద మిట వెదకుదము, విచారపడ వలదని యాసలఁ గొల్పుచుండును. అన్నా! క్షాత్రతేజముఁ గలవారమై, పరాక్రమవంతులమై, ధనుర్విద్యాపారంగతులమై, యసంఖ్యాకులగు రక్కసుల నుక్కడంచిన మనము లోకమాతయగు సీతాసతిజాడలనే కనుఁగొనఁజాలమా? "శాంతమే పురుషునకు వాడిఁగల యాయుధము సుమా" యని నాకు హితంబుఁ దెల్పిన మీరే యిటుల విచారించిన నిఁక లోకమున్నదే" యని ధైర్యముఁ జెప్పుచుండును.

(8)

శ్రీరామచంద్రుఁడు సీతాన్వేషణార్థమై లక్ష్మణునిఁ గూడి ఆయాప్రదేశముల నన్నిఁటిని వెదకుచుఁ గ్రమముగా

ఋశ్యమూకపర్వతము కడకుఁ జేరినపుడు వీరిరువురను దూర మునఁజూచి సుగ్రీవుండు తన సహజవైరియగు వాలియే తనపై నింకఁ గక్షసాధించుకొనుటకై మాఱువేసమున వచ్చుచున్నాఁ డని భయమందుచుండ, నాంజనేయుండు వాని ప్రధానా మాత్యుఁ డగుటచేఁ దగురీతి ధైర్యంబుఁ బాదుకొలిపి, వచ్చెడి వారి యుదంతముల నారయుటకై బయలువెడలి కొంత దూరమున రామలక్ష్మణులఁగలిసికొని రాముని "దామెవ్వరు? ఈప్రాంతములకు రాఁగతంబేమి" యని ప్రశ్నించినంత రాముండు లక్ష్మణునిఁ దనకుఁ బ్రతినిధిగా నాంజనేయునకు సమాధాన మొసంగుమని యుత్తరు వొసంగెను. లక్ష్మణుండు పిన్నమ్మ యగు కైక ప్రేరణముచే రామునకుఁ బదునాలుఁ గేండ్లరణ్యావాసము ప్రాప్తించిన దనియుఁ, దత్కారణముచే దండకారణ్యమున వాసమేర్పఱచుకొనియుండ నెవ్వరును లేని సమయంబుఁ గనిపెట్టి లంకేశ్వరుండగు రావణుండు మాయా వేషధారియై వచ్చి యాయమ్మను రథంబుపై నిడుకొని పోయె ననియు, నామె జాడ లరయుటకై యనేక పాట్లఁ బడితి మనియు, నింక నెచ్చోనైన లభియింపఁ గలదేమో తెలిసి కొనుటకై యిచ్చోటికి వచ్చితిమనియుఁ దెలుపుచుఁదమనామ ములను, కుల గోత్రములను నెఱింగింప నాంజనేయునకును శ్రీరామునకును జరిగిన సంభాషణమునుబట్టి సాక్షాద్విష్ణు మూర్తియే రామరూపంబుగా నవతరించెనని విశ్వసించినవాఁ

జేగుటంజేసి పవనతనయుండు వారి నతి గౌరవముతో సుగ్రీవుని కడకుం గొనిపోయి వాని కీయుదంతంబంతయు నాద్యంతముగా నెఱింగించి యుభయులకును సఖ్యముం గలుగంజేయుటయే గాక, సుగ్రీవుని యాజ్ఞం గొని సీతాలలామ రథముపైం నరుగుచు. మూటఁగట్టి క్రిందఁ బడవైచిన యాభరణంబులం దెచ్చి చూపెను. ఆభూషణంబులను శ్రీరాముండు లక్ష్మణుని చేతికిచ్చి తమ్ముఁడా! ఈయాభరణంబుల నొక్కటొకటిగా నానవాలు పట్టు" మనెను.

మన కథానాయకుండగు లక్ష్మణుం డాభూషణముల నన్నిటిం బరకించి కాలి వ్రేళ్ళకు ధరియించు మట్టియలను మాత్రముం బైకితీసి "రామా! సుగుణధామా! మిగిలిన నగల నేమాత్రమును గుర్తింపఁజాలను. ఈ మట్టియలుమాత్రము సాధ్వీమతల్లియగు జనకజాత ధరించునవియే. ఇది నిశ్చయ"మని విన్నవించెను. అంత శ్రీరాముఁడు లక్ష్మణుని మాటలాలించి వింతపడి "యేమి లక్ష్మణా! ఆశ్చర్య మిన్ని నగలుండఁగఁ గాలి వ్రేళ్ళకు ధరించు మట్టియలు మాత్రమే యెఱుంగుదునంటివే" మన, నాతల్లియగు సీతామహాదేవి చరణాబ్జములనే నిత్యముం బూజించుచు సందర్శించుచుంట చేతను, నాదృష్టి నిరంతర మాయమ్మపదారవిందములయందే నిలిచియుండుట చేతను మట్టియలను మాత్రమే గుర్తింపఁ గలిగితినని శ్రీరామునకు విన్నవించెను.

అన్నగారితోఁగలిసి లక్ష్మణుఁ డరణ్యములకు బయలు దేరినాఁడు. సుమిత్రాదేవి యొఱింగించిన హితంబులఁ దానేవిధముగా నాచరణమున నుంచుకొనియెనో చూచితిరా ! సద్గుణగణాలంకారుఁడగు సౌమిత్రి పరస్త్రీవిముఖుఁడనియు, మాతృసేవాపరాయణుఁడనియుఁ, దన యాదర్శములఁ గ్రియారూపకముగా సాక్ష్య మొసంగువాఁడనియు, మన కీప్రకరణమువలన నిదర్శనము కనుపించు చున్నయది. లక్ష్మణుఁ డొసంగిన సమాధానమున కలఁగలవా రెల్లఱును లక్ష్మణునియంతటి భక్తిపరాయణుండు ముల్లోకంబుల నెందు గాలించినను మచ్చుకైన లభింపఁడని వినుతించుచు నానందపారవశ్యులైరి.

[9]

సీతావియోగమునఁ గలిగిన దుఃఖముచే శ్రీరాముండు క్రమక్రమముగాఁ గృశించు చుండెను. అట్టి సందర్భమున లక్ష్మణుం "డగ్రజా! విధివశప్రాప్తములగు కష్టసుఖము లార్తిచే నడంగవు. కష్టసుఖములును, జననమరణంబులును బ్రతి జీవునకు స్వభావంబని చిన్మయస్వరూపుండవగు నీకుఁ దెలియక పోలేదు. ఈ ప్రపంచమంతయు మిథ్యాస్వరూపం బనియెడి తత్త్వం బెఱింగిన నీయట్టి మహానుభావుం డీలీల బేలవై పరితపించుచుండ నస్మదాదుల కింక గతులున్నవే ? పంచభూతాత్మకమగు నీ ప్రపంచమం దంతటను నీవు నిండియుందువుగదా ! సర్వంబును భవదీయ మూర్తిమయంబుఁగదా ! నీవు మహా

పురుషుండవని గౌతమాదులు వినుతించిరి. నీ యసదృశ ప్రభావ మెవ్వఁడెఱుఁగ గలఁడు ? కాన, నీయట్టి విజ్ఞాని యిట్లు విచారించుట కర్తవ్యముకాదు. ఐనను నీకు నేఁ దెలియఁజేయు నంతటివాఁడనా ! "యని శ్రీరాము నూరార్చెను.

ఎట్టి కష్టములకేని నోర్చి సీతజాడఁ గనుఁగొని మీ పాదముల చెంతఁ జేర్తునని వాగ్దత్తమొనర్చిన సుగ్రీవుండు శ్రీరామచంద్రునిచే వాలిఁ జంపించి, తాను కిష్కింధకుఁ బ్రభుండై భోగభాగ్యములఁదులఁదూఁగుచు శ్రీరామకార్యమునం దజాగరూకుఁడయ్యె, రామచంద్రుని సాగ్రహవిచారంబు లినుమడింపఁ బైవిధముగా లక్ష్మణుండు సమయానుకూలముగ శాంతింపఁ జేసి యన్నగారి యనుమతిఁగొని ఖడ్గధరుండై సుగ్రీవునికడకు వెడలి దండతాడిత భుజంగంబుకరణి మండిపడుచు "ఛీ ! ఛీ ! పాపాత్మా ! లోకమాతయగు సీతాదేవి నన్వేషించుటయందు నన్నివిధంబుల శ్రీరామునకు సాయమై నిలుతునని శ్రీరామమూర్తి కభయంబొసంగి నీకుఁ గావలసిన మహోపకృతి నాయనవలనఁ బడసి యేఱుఁదాటి తెప్పఁ గాల్చిన చందాన నీపని నెఱవేఱినదిగదా యని యుప్పొంగుచుఁ గృతఘ్నుండవై స్వామికార్యంబును మఱచితివా ? ఇప్పటికే చాల కాలము గడచినది. ఇఁక జాగుఁజేసితివా ! నీ గౌరవము నిలువదు. నాయాగ్రహము తగ్గదు. వెంటనే బయలుదేఱు"మని తీవ్రముగాఁ బలుక సుగ్రీవుండు లక్ష్మణునకు భయపడి

యాలస్యంబునకు క్షమియింప వేఁడుకొని, తనసైన్యంబును నిముషకాలములోఁ బ్రోవుఁ జేసికొని, లక్ష్మణునివెంట బయలు వెడలి శ్రీరామచంద్రుని సన్నిధిఁ జేరి రామానుగ్రహపాత్రుఁ డయి సీతాన్వేషణకార్యమునం దప్రమత్తుఁడై వర్తించెను.

ప్రభుకార్య నిర్వహణముపట్ల లక్ష్మణునకుఁగల శ్రద్ధా భక్తులఁ జూచితిరా! అపరాధులయెడఁ గఠినంపువాక్కులఁ బ్రయోగించినను, సాధ్యమైనంతవఱకు వారల మంచిప్రవర్తనములోనికిఁ దెచ్చుటకై ప్రయత్నించును. మోమోటమి యనునది వానికడ మందునకేనిఁ గానరాదు. కపటప్రవర్తకులఁ బొలిమేరలోనికేనిఁ జేరనీయఁడు. సమయభంగముసేయువారల నాదరింపఁడు. అనృతవాదులగాలి సోకించుకొనఁడు. లోకకంటకుల మననీయఁడు. పరద్రవ్యమునకుఁ బరస్త్రీలకు నాసించు వారియెడఁదననిశితబాణములకుఁ బనిఁగల్పించుటయందు వెనుఁ దీయఁడు. ఈలక్షణము లాతనికిఁ బుట్టువుతో వచ్చినయవి. నిద్రాహారంబులఁ బూర్తిగా విసర్జించి యహర్నిశలును దారక మంత్రరాజంబును బఠించుకొనుచు శ్రీరామచంద్ర ముఖారవింద సందర్శనోత్సాహులై వచ్చిపోవువారి సగౌరవముగా నాదరించుచుండును. విశేషముగ శ్రీరామచంద్ర పదారవింద సేవాపరాయణతయే యాతనికి శాశ్వతానందసుఖపదము. మఱి వేఱుపదవుల కాసింపఁడు. దేశసేవాధురంధరులయొక్కయుఁ,

ప్రభుభక్తి పరాయణులయొక్కయు, సదాచార సంపన్నుల యొక్కయు, చర్య లిట్లుండును.

(10)

శ్రీరామలక్ష్మణులు సీతజాడయు, నాబిడక్షేమములను హనుమానుని వలన సాకల్యంబుగా నెఱింగిరి. ఆంజనేయుని పరాక్రమంబు నెంతయో కొనియాడిరి. సీతఁ జూచిరమ్మన్న లంకఁ గాల్చివచ్చిన గాడ్పుపట్టి మర్కటచేష్టలకుఁ గడుపులఁ జేతఁ బట్టుకొని నవ్విరి. ఆరవ్వంతసేపు సీతమాటయే మఱచిరి. రావణునిఁజూచి సామ దాన భేదోపాయంబులచే వానికి హితంబుఁ గఱపిన విధానమున కబ్బురపడిరి. దనుజేశ్వరుని మూర్ఖత కెంతయు విచారపడిరి. సుగ్రీవ జాంబవంతాది వానర వీరుల నందఱ నొక్కచోఁ జేర్చి కర్తవ్యమును విచారించిరి. లక్ష్మణుండు దుష్ట దానవకుల నిర్మూలమే యవశ్యకరణీయ మని తనయభిప్రాయమును సభయందు నిర్భయముగాఁ దెలిపి యెల్లవారి యామోదముఁ బడసెను. లక్ష్మణుని సమరోత్సాహమును గూర్చి రాముఁడెంతయు నానంద పరవశుఁ డయ్యెను. లంకాపురిఁ జేరుటకు వానరు లెల్లఱును సేతువు నొకదాని నిర్మించి శ్రీరామచంద్రునియెడఁగల భక్తిని బ్రకటించుకొనిరి. వానరసైన్య సహాయముచే శ్రీరామలక్ష్మణులు లంకాపురీ పరిసర ప్రదేశములకుఁ జేరి యట విడిసి ధార్మికప్రవృత్తిఁ గలవారగుటచే రావణుని

యిప్పటికైన బుద్ధిఁ దెచ్చుకొమ్మని యంగదునిచే రాయబార మంపిరి. కాని లాభము లేకపోయెను. రావణుండు యుద్ధమొనర్చుటకే సన్నద్ధుఁడయ్యెను. యుద్ధము ప్రారంభమై హోరాహోరిగా జరుగుచున్నది. ఆ సంగ్రామరంగంబున లక్ష్మణుని బాణప్రహారణముల కసంఖ్యాకులగు రక్కసులు మడియుటచేఁ జావఁగా మిగిలిన రావణ సైనికులు లక్ష్మణుని పరాక్రమోజ్జృంభణమును గూర్చి తమ జేనితోఁ గొండంతలుగాఁ వర్ణించి చెప్పి లక్ష్మణసంహారమునకై తగిన విక్రమోపేతుని బంపుమని యర్థించినంత రావణుండు తన యగ్రసుతుండగు మేఘనాదుని బంపెను.

ఈ వార్త గూఢచారులవలన విని లంకాధినాథుని మాయమర్మంబులఁ గూర్చి బాగుగా నెఱింగినవాఁడు కాన విభీషణుండు రామునికడఁ జేరి "ఆర్యా! ఇంద్రజిత్తనెడివాఁడు రావణుని తనయులలో మొదటివాఁడు. వాని పరాక్రమమును గూర్చి మీకుఁ దెలుపవలయునన్నిన నాకు శక్తిచాలదు. వానిఁ జంపవలయునన్నినఁ బదునాలుఁగేఁడు లేవీరుండు క్రమముదప్పక నిరశన వ్రతావలంబియై చరించునో యాతఁడే యర్హుండు. తదితరులవలన నాతండు మరణింపఁడు. అట్టివారెవ్వరేని మన పక్షమునఁ గలరేమో విచారింపుఁ" డన నావృత్తాంత మాలించుచున్న సౌమిత్రి "అన్నా! అట్టివాఁడను నేను. నేనే యింద్రజిత్తును బరిమార్ప నర్హుండ" ననెను. సమస్తహృదయాభిజ్ఞుం

డయ్యె నేమియు నెఱుఁగనివానిమాడ్కి శ్రీరామచంద్రుఁ డాశ్చర్యము నభినయించుచు లక్ష్మణా ! పదునాల్గేండ్ల నుండియు నాతో సంచరించుచు నిత్యంబును నాకు వలసిన ఫలాదుల సేకరించుకొని వచ్చుచు నిరశనవ్రతావలంబకుండ నేనే యని తెలుపుచుంటి విదియేమి యాశ్చర్య మని రాముం డన సుమిత్రాకుమారుండు "రఘుకులప్రదీపా ! శ్రీరామ చంద్రభూపా ! నీవెఱుంగని రహస్యము లీచతుర్దశభువనముల నెందేనిఁ గలవే ! ఏమియు నెఱుంగని వానివలె నాశ్చర్యమందు చుంటివే! వెంటనే రావణ తనూజుఁడగు మేఘనాదునితో దుర మునకుఁ డీకొన నాకనుజ్ఞనిమ్ము. నీవు కృపాదృష్టిఁ బరికించితివేని నొక్క మేఘనాదుని మాత్రమే కాదు. ఈ భూవలయమునం తయు నొక్కపెట్టున డీకొనినను నిముసమాత్రమున జయింపఁ గలను. అగ్రజా! ఏమి సెలవు" అని ప్రాంజలియై నిలువఁ బడియె.

లక్ష్మణుని నిరశనవ్రతదీక్షకును, వైరివీరమారణోత్సా హమునకు నయ్యెడనున్న హనుమదాది కపివీరులెల్లఱునుమహా దానందభరితులైరి. ఆంజనేయుం డట్టిమహనీయుని స్వయముగా వీక్షింపఁగలిగినందులకు సుమిత్రానందనుని పాదములపైవ్రాలి తోడనే తన భుజస్కంధముపై నిల్పుకొని తన కుప్పిగంతులతో నా సంగ్రామరంగంబంతయుఁ గోలాహల మొనర్చెను.

లక్ష్మణునికోరిక ననుసరించి యింద్రజిత్తుపై కుఱుక రాముం డనుమతి నిచ్చినంతనే లక్ష్మణుఁ డానందపరవశుఁడై సమరక్షోణి కుఱికెను. ఇంద్రజిల్లక్ష్మణుల పోరాట మతి ఘోరముగా నున్నది. ఇంద్రజిత్తుండు ధర్మయుద్ధమున లక్ష్మణుని నిగ్రహించుట దుస్సాధ్యమని తలంచి శక్తి నొకదానిఁ బ్రయోగింప లక్ష్మణుండు మూర్ఛాగతుఁడయ్యెను. శ్రీరాముని కాతని స్థితిఁ జూచునప్పటికి గర్భనిర్భేదక మయ్యెను. పుట్టిన నాది నాఁటివఱకు లక్ష్మణుఁడు తనయెడఁ జూపిన భక్తివినయంబుల నన్నిఁటిని స్ఫురణకుఁ దెచ్చుకొని యెంతయో దుఃఖించి, కర్తవ్యమును గూర్చి యోచించి కరువలిపట్టిచే ద్రోణాద్రి నుండి సంజీవకరణిఁ దెప్పించి యెటులనో లక్ష్మణుని జైతన్యని గావించెను.

లక్ష్మణుండు వెంటనే తన సహజపరాక్రమమును విజృంభింపఁజేసి శ్రీరామచంద్రుని హృదయఫలకంబున గట్టిగా నిలుపుకొని రణముఖంబునకు మఱలఁ దలపడి యింద్రజిత్తుని విగత జీవునిఁ గావించి రావణునకు మితిలేని విచారముఁ గూర్చెను. ఇంద్రజిత్తుని మరణముతో రావణుండు విగతపుత్రుఁడయ్యెను. చూచితిరా లక్ష్మణుని రణకౌశలము !

[11]

కలుషాత్మకుఁడును, బరనారీవంచకుఁడును నగు రావణుని సంహరించిన యనంతరమున జానకీదేవి తనకు దక్కెఁ

గదా యని సంతసింపలేదు. క్షత్రియులు లోకనిందను సహింపరు. పరునియింట గొన్నాళ్ళు నిర్బంధమున నుంచఁబడిన సీత నిరపరాధిని యని లోకమునకుఁ దెలియఁజేయవలయును. ఆయమవంటి మహాసాధ్వి త్రిలోకములయందెందును లేదని యందఱును శ్లాఘింపవలయును. అందుకొఱకై జానకీదేవిని యగ్నిచేఁ బరీక్షఁ జేయింప నిశ్చయించెను. తన యభీష్టమును సీత కెఱుకఁజేసెను. "అయ్యో! నా కగ్ని పరీక్ష యా! కానిమ్ము. కర్మానుభవము నెవ్వరు తప్పింపఁగలరు?" అని లక్ష్మణుని దిక్కై "లక్ష్మణా! నా కొక చితిం బేర్పుము. అకారణముగ నలనాఁడు నిన్నుఁ దూలనాడినందుల కీప్రాయశ్చిత్తము నీ చేతులమీఁదుగా జరుగని"మ్మని కోరినంత లక్ష్మణుండు యించుక తనలో నిట్లు చింతించె. జననికన్న వేయిమడుంగులెక్కుడీయమ్మ యని జానకీదేవిని యింతదనుక భావించుచు, శ్రీరామపదసేవయే శాశ్వతానందపదసౌధముఁ జేరుటకుఁ బ్రథమసోపానం బనుకొనుచు, ఇంతకాలమెట్లో; శ్రీరామపదసేవ చేఁగడపి, ధన్యుఁడనైతిగదా యని సంతసింపుచున్న నాకు, నేఁటికి సీతాదేవి రామాజ్ఞానుసారముగ నగ్నిం బ్రవేశించుటకుఁ జితిఁ బేర్పించినవాఁడీలక్ష్మణుఁడే యని జనులాడుకొనుమాట సహింపవలసి వచ్చెఁగదా! కట్టా! యీ లోకాపవాదము నెట్లు భరింపఁగలను. అకటా! నే నెంత క్రూరుఁడను, హా! హతవిధీ!

తుదకిట్టి కఠోరకృత్యముఁ జేయింపఁ నుంటివి? కానిమ్ము; ఏది యెటుల జరుగవలెనో యటులనే జరుగును. సీత మహాసాధ్వి. ఆమె సుగుణముల వాక్రువ్వ నెరికిఁ దరమగు, నైన నీ యమ్మ కిట్టి దురవస్థ తిరిగి సంప్రాప్తించెనే; యిది యేమి దురన్యాయము. "ఓ భూమ్యాకాశాది పంచభూతములారా! మీరెల్లరు సాక్షీభూతంబులుగా నిలిచి నిరుపమపుణ్యశీలయు, భూపుత్రియుఁ, బరమపతివ్రతామతల్లియు, విశేషించి లోకమాతయునగు మా జానకీదేవియొక్క పాతివ్రత్య మాహాత్మ్యమును జాటుఁడు. ఆబిడ కీర్తిలతలు ముల్లోకంబుల గాఢముగా వ్యాపించునటులఁ జేయుఁడు. ఇదియే నా ప్రార్థన" మని ప్రార్థించి వెంటనే తగిన విధానఁ జితిఁబేర్చి తన సేవకాధర్మమును నిలిపికొనియెను.

అగ్నిదేవుండు శక్తివంచనలేకుండఁ దన పరాక్రమోజ్జృంభణమునుజూపి, సీతను బరీక్షించి శ్రీరామునితో "సీతా మహాసాధ్వియెడ నెట్టిదోషమునులేదు. నిష్కళంక చరిత్రయగు నీయిల్లాలి సుఖముగా నేలికో" మ్మని యొప్పగించెను. శ్రీరాముండు జానకీదేవితోఁ బుష్పకంబెక్కి పరివారసహితుఁడై యయోధ్యకుఁ జేరెను.

[12]

సీత మహాసాధ్వి యని యగ్నిదేవునివలన, సాక్ష్యమునుగైకొని శ్రీరాముండు జానకీదేవిని బుష్పకవిమానంబుపైఁ

కొని యయోధ్యానగరంబుం జేరి విధ్యుక్తముగాఁ బట్టంబుం గట్టుకొని ధర్మయుతంబుగాఁ బరిపాలనఁ జేయుచుఁ దన పరిపాలనా విధానమునందు నేమేని లోపములున్న వేమో; ప్రజలు తన పరిపాలనముఁగూర్చి యేమని చెప్పుకొనుచుండిరో యెఱుంగఁగోరి కొందఱిని గూఢచారుల నియమించెను. గూఢచారులు నిరంతరంబును నగరంబునం దెల్లెడల సంచరించుచుఁ బ్రజాభిప్రాయముల నెఱుంగుచు నెప్పటికప్పుడే ప్రభున కెఱుక పఱచుచుండిరి.

ఇట్లుండ నొకనాఁ డానగరంబున నొక వీధియందొకచో రజకదంపతులు పోరాడుచుండిరి. ఆ పోరాటములో భర్త తన భార్యపై మిగులఁ గోపమువచ్చి నడివీధిలోనికి గెంటి యెటకేనిఁ బొమ్మని తిట్టుచుండెను. ఆ సమయమునకే యొక గూఢచారి తోవవెంట వచ్చుచు వారినిఁ బోరాడవలదని హితంబుఁ జెప్ప, రజకుండు "ఏఁడాది లంకలో రాక్షసునింట నున్న యిల్లాలిఁ దెచ్చుకొని యింటిలోఁ బెట్టుకొన్న రాముఁ డనుకొంటివా" యని తిరస్కారభావముతో సమాధాన మొసంగి, శ్రీరాముం డారజకుని వాక్యంబుల గూఢచారివలనఁ దెలిసికొని సీతను బరిత్యజింపఁ దలంచి, నిండుచూలాలనెడి కనికరమును గూడ వహింపక ప్రజాహితంబునకై లక్ష్మణునిఁ బిలిచి "సీతను గొనిపోయి వాల్మీక్యాశ్రమారణ్యంబున డించి రమ్మని" యాజ్ఞ నొసంగెను.

ఈ యాజ్ఞ సామాన్యమైనది కాదు. పిడుగు వంటిది- ఈతడవ సీతను బరిత్యజించుటలో నింతకాలమనియెడి నియామము లేదు. లక్ష్మణునకు దుఃఖము వచ్చినది. క్రోధము తేకెత్తినది, ఆశ్చర్యము జనించినది. ఈ మూఁటును నొక్కసారిగా నాతని హృదయంబునఁ బ్రవేశించుటచే నేమియుఁ దోఁపక వెఱ్ఱివాఁడయ్యెను. "నిజానిజముల నెఱుఁగక, సీతాసతియొక్క పాతివ్రత్య మాహాత్మ్యమును దెలిసికొనఁజాలక, రాముని పవిత్రహృదయమును గుర్తింపనేరక యజ్ఞులై యిట్టి యపవాదముఁ గూర్తురే? అట్టివారి మట్టుఁబెట్టినఁగాని, నా కోపంబుపశమింపఁజాల" దని యొఱనుండి ఖడ్గంబును బెఱికి పరుగెత్తఁబోయెను. అంతలో "దయాదాక్షిణ్యరహితుఁడై నట్టడవుల పాలొనర్ప నెంచెనే! ఇది శ్రీరామునకుఁ దగిన కృత్యమగునే" యని యాశ్చర్యపడెను. మఱల సీత నుద్దేశించి, తల్లీ! జనకునింటనుండి మాయింటఁ గాల్పెట్టినదాది నిన్న మొన్నటిదాఁక సుఖంబన నెట్టిదియో యెఱుఁగనే యెఱుఁగవు ఈ నాలుగుదినముల సౌఖ్యమునకే విధికిఁ గన్నులు కుట్టినవా! నీకింతలో మఱల నరణ్యవాసమా! ఆజన్మాంతర శిక్షయా తల్లీ! నీవెట్టి దుర్ముహూర్తమున జన్మించితివో కాని నీజీవితమంతయుఁ గష్టములతోడనే గడచిపోవుచున్నదే! ముందుగా నన్నగారియాజ్ఞఁ దెలుపకుండ రథంబుపై నిడికొని యరణ్యముఁ బ్రవేశించినయనంతరమాప్రవాసశిక్షనుబయలుపెట్టుటయాయని

విచారింపసాగెను. ఆ దుర్నిమిత్తములకు సీత యడలిపోయినది. ఈయపశకునముల కనుకూలముగనే లక్ష్మణుని ముఖంబున దీన భావము పొడఁగట్టుచున్నది.

"లక్ష్మణా! భోగభాగ్యంబులఁ దృణీకరించి, నార గుడ్డలఁ గట్టుకొని, యన్నగారితో నడవులఁజేరి, కడలేని యిడుములఁ గుడిచినప్పు డొక్క నాఁడేని యిట్టి దీనభావమును నీ ముఖంబునఁ గాంచి యెఱుంగనే? నేఁడిట్లుండఁ గతంబేమి? ఈ యపశకునములేమి? ఇందుల కేదియో మహత్తరంబగు కారణం బుండకపోదు. కారణం బేమైయుండు" నని ప్రశ్నించెను. లక్ష్మణుఁడు మాఱు పలుకఁడు. ఈమె ప్రశ్నంబున కేమని సమాధానముఁ జెప్పుదునా యని సంశయించును. శ్రీరామాజ్ఞ పిడుగువలెనుండ నెటులఁ దెలుపుదునా యని విలపించును. లక్ష్మణుఁ డటుల నిరుత్తరుఁడై యున్నకొలఁదియు, నాతని మోమున నుదయించిన దీనభావ మభివృద్ధిఁ గాంచిన కొలఁదియు, సీతాసతి మనస్సు మనస్సున నుండుటలేదు. భయము హెచ్చుగుచున్నది. "లక్ష్మణా! ఎన్నివిధంబుల నిన్నుఁ బ్రశ్నించినను దగు సమాధాన మొసంగవైతివి. స్యందనం బతి త్వరితముగాఁ బోనిమ్ము. వెంటనే యీ కానుకల నా ముని కన్యకలకు సమర్పించి సాకేతమునకు మఱలిపోదము. మన్నాథుని ముఖారవింద సందర్శనమువలనఁగాని నాకీభీతి తొలంగ నేర" దని తొందరింప సాగెను.

లక్ష్మణుఁడు మనంబున "నయ్యో! తల్లీ! ఇంకను శ్రీరామచంద్రుని వదనారవింద సందర్శన మహాభాగ్యమా? అట్టి యాశయేయున్న నాకీ విచారమేలఁ గలుగును? నీ కిట్టి యవస్థ వాటిలునని కలలోనైనఁ దలంచితిమా"యని వగచుచుఁ జెప్పలేకఁ జెప్పలేక సుమంత్రునితో రథంబు పోనిమ్మని యొట్టులెట్టులో నుడివెను. రథంబు గంగాతీరమునకుఁ జేరినది. కాని యట వారు గంగ దాఁటెడియవసరములేదు. వాల్మీక్యాశ్రమముఁ జేరుటకు పొట్టదారి యొకటి కలదు. లక్ష్మణుఁడాపె హృదయమున నాహ్లాదముఁ గల్గింపవలెననియే యాలోచించుచుండెను.

మున్నొకప్పుడు దుర్వాసుండు దశరథునితో "భృగు మహర్షి భార్య రాక్షసులకుఁ దన హృదయంబున స్థానమిచ్చిన దని విష్ణుదేవుం డాగ్రహించి యామె గర్భంబును ఛేదించి, దనుజసంహారముఁ గావించెననియు, నా కారణముచే భృగుం డాగ్రహించి రామావతారమున నీ విష్ణుదేవునకుఁ దనవలెనే పత్నీవియోగ మబ్బుఁగాక యని శపించెననియు, నందుచే శ్రీరామున కాశాప ఫలంబు తప్పదనియుఁ జెప్పుట సుమంత్రుండు విన్నవాఁడగుటచే నీ యరణ్యావాస ప్రయాణకలం బదియే యని యెఱింగియ్యులోకమాతకిట్టియవస్థ వచ్చినదేయని సుమంత్రుండును మితిలేని దుఃఖముచేతనే తేరువడుపుచుండెను. పరమపావనియై, నాలోనఁ గ్రుంకులిడునట్టివారి పంకముల

వడఁతునని యెల్లజనంబులకు స్వాగతం బిచ్చుచున్నదో యనఁ వటులఁ దన రంగదుత్తుంగ తరంగ మాలికలచే నొప్పుచు-చున్న వియన్నదీ ఘోషంబు నాలించుచుఁ, దత్పరిసర ప్రదేశంబులందుండెడి యిసుక తిప్పలను బరికించుచు, విరివిగాఁ గాన్పించుచున్న తెల్లుపూవుల సౌరభ్యమున కానందించుచు, నదీజలంబులఁ దాఁవి తెల్లుమబ్బుల మాటుఁ జేసికొని యిసుక దిబ్బలపై విశ్రాంతిఁగొనుచు నాకలివేళ యగుటచేఁ గాఁజోలు మఱలఁ దోఁకల ఝాడించుకొనుచుఁ దమ భీషణగర్జనంబులచే నల్లవారి నడలఁగొట్టు పెద్దపులుల గొప్ప యఱపుల కులికిపడుచు సీత కొంతవఱకు దుఃఖము మఱచినది.

ఈవఱకొకసారి తొక్కిచూచిన ప్రదేశములగుటచే నందందుఁగల కొన్ని మహత్తర ప్రదేశముల నానవాళ్ళఁ బట్టుచు నదియగునా కాదా యిదియగునా కాదా యని లక్ష్మణుని బ్రశ్నించుచు నగునని యెడి సమాధానములఁ బడయుచుండెను, కాని యపశకునముల యలజడి యొక మూల నామహాసాధ్విని బీడించుచునే యున్నది.

లక్ష్మణుఁడు దానపారదుఃఖమును బొందుచున్నను, గ్రుడ్ల వెంటఁ గ్రమ్మెడు నీరమ్మును గ్రుడ్లనే గ్రుక్కుకొని, లేని సంతోషమును విశేష ప్రయత్నముచే మొగంబునఁ దాండవింపఁ జేసికొని యామె యెంతగా నడలునో యని భీతిఁజెంది "తల్లీ! ఈగంగానది మహాపవిత్రవంతమైనదిగదా! ఆకాశ

మున నుండి శివుని శిరంబుపై డిగ్గి, యాతనితో సయ్యాట లాడి, మానససరోవరమ్ముఁజేరి, యవ్వలఁ బుడమిపై కరుదెంచి, కాశీపురవాసుండైన విశ్వేశ్వరుని దర్శించి, కడలిలోఁ జొచ్చి, పాతాళలోకంబును జూడఁ గుతూహలంబున నటకరిగి సమస్త జనులఁ బావనులఁ జేసినట్టిది. జననిరో ! తోఁవపొడుగునను దీర్ఘఘట్టములను, వైదికులను హోమధూమములను గనుఁ గొనఁగలము. వేదనిస్వనంబుల నాలింపఁగలము. పిమ్మట నీమనంబునఁగలకోరికెలఁ దీర్చుకొని శ్రీరామాజ్ఞను నెఱవేర్చు కొననగును. జగద్భద్రసంధాయకుఁడగు శ్రీరామచంద్రుఁడు మనకండయై యుండ నీయుపశకునంబులకు వెఱువనగునా ! పదునాల్గేండ్లపాటుమనతోఁగలిసిమెలసి తిరిగినయీవన్యమృగం బుల రోదంబుల కడలనగునా" యని జానకినోదార్చుచుండెను. కానియామెధైర్యముబిగ్గపట్టఁజాలకున్నయది. ఐన నెట్టులెట్టులో లక్ష్మణుండామెను వాల్మీక్యాశ్రమారణ్యప్రాంతమునకుఁ జేర్చఁ గలిగెను. అట రథంబు నిలుపఁబడెను. లక్ష్మణుడు సీతా దేవిని కాలినడకను యరణ్యములోఁ బ్రవేశపెట్టెను. ఇఁక నాతండు తిరిగి సాకేతమున కరుగవలసినవాఁడు. ఎంతకాలంబని శ్రీరామాజ్ఞనుదాఁచఁగలఁడు? సీతాదేవినాభీకరారణ్యములో నొంటిగాడించియెటుఁబోఁగలఁడు. రామాజ్ఞనివేదింపకతప్పనిసరి యగుచుండెను. ఎటులైన నావాక్యమును నోటినుండి జాఱవల యునని ప్రయత్నించును. ఈతడవ దుఃఖము పొంగిపొరలి

వెల్లువ యైపాఱుచున్నది. "అక్కటా ! హతవిధీ ! శ్రీరాముఁడు భూతదయాపరుఁడే, ఆతఁడు మహాసాధ్వియని పేరుఁబడసిన విషయంబెఱింగియుండియు నింత కాఠిన్యము వహించునా? తన మాటఁగాదనువారలు లేకుండుటవలననేకదా మలినవస్త్రముల నుతుకుకొని జీవించు రజకుని తుచ్ఛపుకూఁతల విశ్వసించి పుణ్యచారిత్రినే, ధరణీజాతను నడుకానలకంపె? అయ్యో ! ఈకార్యభారంబు నాపైఁబెట్టుటకంటె నింకొకరిపై మోపినను నాకీదుఃఖము లేకుండునే! ఆమహానుభావుని యాజ్ఞ నాకను ల్లంఘనీయమగుటచేఁ గదా యిట్టికార్యము నేను జేతులారఁ జేయవలసివచ్చె? అక్కటా ! దైవమా ! పదునాలుఁగేండ్లు కఠినోపవాస వ్రత మొనర్చితినిగదా ! నా ప్రాణము నప్పు డైన గ్రసింపకపోతివా! మేఘనాదుండు తన క్రూరనారా చములచే నన్ను మూర్ఛ మునుంగఁగొట్టినపుడు తగినంత వీలుచిక్కెనదే. అప్పుడేనిఁ గరుణరాలేదా! నేనిటుల నెంత సేపని వాపోదు" నని ధైర్యము వహియించి జానకీదేవివంకకుఁ దిరిగి శిరంబు వంచుకొని "తల్లీ! పుట్టినయింట నేమిసుఖపడితివోకాని మెట్టినయింట నడుగుఁ బెట్టినదాది నేటిదనుక నట్టిసుఖము మందునకేని నెఱుంగవుకదా !

న్యాయాన్యాయ విచక్షణాదక్షుఁడై కొలువుఁ దీర్చిన నాలుఁగుఘడియ లెటుల నుండునోగాని మిగత కాలంబులందు క్షణికమేని నిన్ను విడిచియుండు టెఱుంగని రాముండు, సామంత

రాజులు తెచ్చి సమర్పించుకొనెడి కానుకలఁ దత్క్షణంబ నీకుఁ జూపించనిదే నిలువనేరని రాముఁడు, నిన్నా ముక్కిడి రక్కసుండు హరించినపుడు ఘ్రిశంచమే మునిఁగిపోయినటులఁ బరితపించి నిద్రాహారంబుల సరిగానొల్లకఁ గృశించిన రాముఁడు, యితర కార్యములెన్ని నెత్తిపైఁ బడినను దదుపరిఁ జూచుకొన వచ్చుఁబొమ్మని ముందుగా నీమనోభీష్టముల నెప్పటికప్పుడు నెఱవేర్చుచుండెడి రాముఁడు, త్రిలోకైక వీరులు కాఁగల నందను లిరువురు జనింతురు నీకని యనునిమేషంబును యువ్విళ్లూరించు రాముఁడు; నాకీప్రపంచమే సీతామయము; నానేత్రముల కన్య మగోచరముసుమా! లక్ష్మణా యని పలుమఱుచెప్పిన రాముఁడు, మున్నరణ్యావాసంబున నీ వన్య ఫలంబుల నెటులఁ గుడువఁగలదో, యీ గులకరాళ్ళపై నెటుల బరుండఁగలదో, యీ క్రూరమృగ సంకులారణ్యంబున భీతి లేక నెటులఁ జరియింపఁగలదో యని యే నిముసమున కానిముసము తలంచుకొనుచు నెంతయు మనోవ్యథతో వరుసఁగాఁ బదునాలుఁగు వత్సరములు గడపిన రాముఁడు త్రిలోకమాతా! సకల సద్గుణోపేతా! ధరాజాతా! సీతా! హా! ఏమని వచియింపఁగల" నని యేమేమో చెప్పఁబోవుచు నిఁక మాటరాక నయనంబులనుండి బాష్పంబులరాల్పఁ దొడంగెను.

సీతకును మితిలేని దుఃఖము వచ్చినది. భయము హెచ్చినది. "లక్ష్మణా! లక్ష్మణా! ఏమది? మన్నాథునకు నాపైఁ

గల ప్రేమాతిశయమును గూర్చి యింతగాఁ బొగడుచు నింతలో నిటుల విలపించు చుంటివి. మీయన్నగారికి నాపైఁ బ్రేముడి యేమేనిఁ దగ్గినదా? మీ యన్నగారికిఁ దెలుపకుండ నన్నిచ్చటకుఁ దీసికొని రాలేదుగదా? మనవారందఱకుఁ గుశలమా? మఱఁదీ! నా హృదయము నిలువకున్నది. ఆరాటము మిక్కుటమగుచున్నది. కాళ్లు వడఁకుచున్నవి. సిరిసంపదలను రోసి, తొల్లి యన్నగారితో నరణ్యముల కేతెంచినప్పుడును, అమేయపరాక్రమశాలి యగు నింద్రజిత్తుతో రణంబొనర్చునపుడును, దుష్టదానవుండగు రావణుండు శక్తిఁ బ్రయోగించి నిన్నడలఁగొట్టినపుడును సుంతయు విచారమెఱుంగని నీవిటుల నేఁడు దుఃఖింపఁ గారణమేమో తెలుపు" మని మాటపై మాటను వరుసగా వర్షింపఁ జేయుచుండెను.

లక్ష్మణుఁడిఁక నూరకుండలేదు "అమ్మా! పామరుఁడెవ్వఁడో యేమో ప్రేలెనఁట. ఆ ప్రేలుఁడు వాక్యంబులచే లోకాపవాదము కలుగునని తన్నివారణార్థమై సీతను ద్యజియింప నిశ్చయించితిననియు, మున్యాశ్రమంబులఁగల మునికాంతల జూడఁగోరిన నెపంబున మీవదినెగారిని యరణ్యంబున డించి రమ్మని శ్రీరామచంద్రుఁడు నాకు ఘోరంబుగా శాసించుటవలన నిటకుఁ దెచ్చితిఁ గాని తల్లీ! అన్నగారి కెఱుక లేక నిన్నుఁ గొనివచ్చెడి పాపాత్ముఁడనుగాను. నా గుణము నీ

పెఱుఁగనిదికాదు. నీవు మఱల నావెంటరా నన్నగారి యాజ్ఞ లేదు. ఇందులకే నేనింతగాఁ గుందుచుంటి” నని విన్నవించెను.

ఆ సతీతిలక మావార్త వినినతోడనే మొదలు నఱికిన యరటిచెట్టువోలెఁ గ్రిందఁబడి మూర్ఛిల్లెను. కొంతవడికిఁ జైతన్యముఁగొనెను. రాముని సుగుణములను, రాముని ప్రేమానురాగమును, స్మరియించుకొనుచు వగచి వగచి, యందువలన నికఁ బ్రయోజనము లేదని యెఱింగి ధైర్యముఁగొని తానే లక్ష్మణుని యోదార్పసాగెను.

ఇటులఁ గొంతసేపు జరిగినపిమ్మట శ్రీరామాజ్ఞనుఁ బూర్తిఁగావింపఁదలఁచి సీతాదేవితో “నమ్మా! పూర్ణగర్భవతివి. పెద్దల వాక్యములనుబట్టి నీ గర్భమున నిరువురు శిశువులు పెఱుగుచున్నారు. ప్రాణములపై విసుగుఁగొని యాత్మహత్యకుదొరకొంటివేని మహాపాతకమునకొడిఁగట్టుకొనినదానవగుదువు. జగదుత్పత్తిస్థితిలయ కారణభూతుండగు రాముండే నీకు దిక్కుగుఁగాక! ఈ యరణ్యంబున నుండు మృగములును, బర్వతంబులును, నదులును, వాగులును, గుహలును, నీకే యాపదరాకుండఁగా పాడుఁగాత. అఖిలమునకు సాక్షిభూతులగు సూర్యచంద్రులునీక్షేమంబులసదానరయుచుందురుగాక.ఓసాధ్వీశిరోరత్నమా!ఎట్టిటులోఁ గన్నులు మూసికొని నీనందనులకు తెక్కలువచ్చువఱకుఁగష్టపడుము;సకల సద్గుణశీలవు. నాయట్టి

వారికి వేవురుమందికి బుద్ధిఁజెప్పఁగల సమర్థురాలవు. నీకు నేను వేఱుగాఁదెలుపవలసిన విషయంబులుకలవా? ఎవరిదర్శనార్థమై యీవనం బొకతూరి దర్శింప వాంఛించితివో వారే నీకన్ని విషయంబులఁ దోడునీడఁగాఁ జరించునటుల నాభగవంతుఁ డనుగ్రహించుఁగాక. తల్లీ! నేనింకఁబోవకఁదీఱదు. వెడలకుండ భవదీయపాదాశ్రయుఁడనై జన్మముఁ బవిత్రపఱచుకొందమనిన నన్నగారియాజ్ఞ లేదు; సరిగదా! లోక మనేక తెఱంగులుగాఁ బరిణమించెడి యీకాలమున నెవ్వరేవిధంబుగాఁ దలంతురో! ఇప్పటికింతవఱకు వచ్చినదికదా! జనకరాజపుత్రీ! నిన్ను విడిచి పోవుదమన్న నశ్రుజలపూరితమైననానేత్రములకుఁ ద్రోవయును నది కానవచ్చుటలేదు. ఇఁక చిత్తమా మహాప్రళయము సంభవించినదాయనెడి పరితాపమున మునింగియున్నది. శరీర మయోమయగతినున్నది. పదములా తూలుచున్నవి. నాయట్టి దౌర్భాగ్యుఁడీప్రపంచమునందుండఁబోఁడు. తల్లీ! నేనిఁక వెడలెద" నని నిష్క్రమింపఁదలఁచునంతలో సీత తానొంటిగాఁ జరియింపవలసిన దురవస్థ కెంతయో వగచుచు మూర్ఛమునింగె. సీతకు మరలఁ జైతన్యము కలిగినచో నటనుండి కదలుట కష్టమని యెంచి లక్ష్మణుఁడచ్చోటు వదలి రథంబుకడకుఁజేరి సాకేతమునకుఁ దిరిగివచ్చుచు నడచినవృత్తాంతమంతయు సుమంత్రునకు నివేదించి శ్రీరామమూర్తికిఁగలసీతావియోగ శాపకారణమును వానివలన నెఱింగి యయోధ్యానగరముఁజేరి సీతావియోగమున

కొంతయు నార్తిఁ జెందుచు, నిద్రాహారముల విసర్జించి, రాజకీయాది యితరకార్యముల మఱచి యొకచో నొంటరియై యున్న శ్రీరామునిదర్శించి తాను జరిగించిన విధానమంతయుఁ దెలిపి దుఃఖపారావారమున మునింగియున్న యన్నగారి హృదయంబున కొంతయు శాంతిఁ గలుగఁజేసి మఱల రాజకీయాది వ్యవహారములందుఁ బ్రవేశపెట్టెను.

(13)

పై ప్రకరణమున నితర కథాంశముల విశేషముగాఁ దెలిపియుండుటచే నవసరమగు గాథగాఁ గాన్పించినను, లక్ష్మణుని కార్యనిర్వహణశక్తిని గూర్చియు, మాతృసేవా పరాయణత్వమును గూర్చియు, విషమావస్థయందుండువారి యెడఁజూపెడి యాదరణాతిశయమును గూర్చియు, నిష్కాపట్యముఁ గూర్చియు, ప్రభువిశ్వాసాధిక్యతను గూర్చియుఁ, బరనారీమణుల యెడఁ జూపు వినమ్రతాలక్షణమును గూర్చియు, ఖలుల యెడఁ జూపు కాఠిన్యముఁ గూర్చియు, విశదముగాఁ జూపుటకే యని భావింపవలయును. మఱికొన్ని విశేషాంశముల నీప్రకరణంబునఁ జెప్పుకొందము.

రావణ సంహారముతో రాక్షసవంశ నిర్మూలము పూర్తిగా జరుగలేదు. మహాతపస్సంపన్నులక్షోభమడఁగలేదు. శ్రీరామచంద్రుని కడ్డాన నప్పుడప్పుడు పని కలుగుచునే

యున్నది. శ్రీరాముండు విధ్యుక్తముగాఁ బట్టాభిషిక్తుండై సాకేతమును బరిపాలించుచున్న కొంతకాలమున కగస్త్యాది మహర్షు లొకనాఁడువచ్చి లవణాసురుండనియెడి రాక్షసుని జన్మవృత్తాంతమును, వానివరప్రభావములును, వాని రణకౌశలమును, వానిమాయోపాయములును, వానిదుష్కృత్యములును శ్రీరామునకునివేదించుచు వానిని సంహరించు మార్గంబులను గూడ నెఱింగింపఁ దగినసహాయము నొసంగి లక్ష్మణుని లవణాసురునిపైకిఁ బంప, నాతండు రణోత్సాహియై వెడలి లవణాసురుని ససైన్యముగాఁ జంపి రామునకు ముదంబుఁ గూర్చెను. మునులవలనఁ గీర్తింపఁబడియెను. లోకమునకు శాంతి స్థాపించెను. ఒకరియండను నిలిచి యుద్ధంబుఁ జేయుటయందు లక్ష్మణుఁడు ఇదివరలోఁ దన శస్త్రనైపుణ్యమును జూపి విజయలక్ష్మి నార్జించుటలోఁ దోడుగాఁ జరియించినను సర్వస్వతంత్రుఁడై, ప్రభు విశ్వాస పరంపరాకలితుఁడై జయపతాకమును నిల్పుటయందుఁగూడఁ బ్రజ్ఞాన్వితుఁడను బిరుదంబుఁబొందెను.

లక్ష్మణుని గుణాతిశయముల కానందింపని మానవుండెందైన నుండునా ? ప్రభునిసరసఁ గూర్చుండి మృష్టాన్నంబు నారగించెడి లక్ష్మణుండు, యెట్టి స్వల్ప కార్యములనేనిఁ గాలుఁ గ్రిందఁ బెట్టనక్కఱలేకుండ నెరవేర్పించుకొనెడి శక్తిఁగల లక్ష్మణుండు; నిజసతీమణిఁగూడి విలాసముగాఁ బ్రొద్దుఁబుచ్చుకొనెడి వయసుననున్న లక్ష్మణుండు, సేవకాసంఘమువలన ననవరతం

బును గోరినసేవలఁ జేయించుకొనెడి యర్హతఁగల లక్ష్మణుండు, యిష్టభోగంబులఁ దులఁదూఁగఁగల లక్ష్మణుండు, జనకుని మిక్కిలిప్రేమమును, జనని గారామును, జిన్నమ్మపెద్దమ్మలఁ బ్రేమమును, బురజనుల గౌరవమును జూఱఁగొనిన మహాత్ముఁడగు లక్ష్మణుండు సకల భోగంబుల, సకల భాగ్యములను, సకల బంధువులను దృణప్రాయముగాఁ జూచి,యన్నగారితో నరణ్యములకేగి, నిరశనవ్రత దీక్షాపరాయణుండై, ధనుష్పాణియై, యనేక రణరంగంబుల విజయలక్ష్మిని వరియించి, యనేక సందర్భములయం దనేక విధముల నిడుమల ననుభవించి, ప్రపంచమున కెన్నియో ధర్మముల నేర్పుట కాదర్శ పురుషుఁడై విలసిల్లెను.

శ్రీరాముండు విపినావాసమునకై దండకమునఁ బ్రవేశించి నివాసయోగ్యంబగు పర్ణశాలయొక్కండు నిర్మింపుమని యనుజ్ఞనొసంగిన లక్ష్మణుండు రామునకనుకూలగతిని నిర్మింప "లక్ష్మణా! అయోధ్యలో సమస్త సౌఖ్యముల సమకూర్చి యాదరించిన తండ్రిగారినివదలి యీయరణ్యమునఁ బ్రవేశించి నను జనకుం డెట్టయెదుట లేడయనెడి లోపంబును లేకుండఁ జేసిన నిన్ను నే నేమిఁగా భావింపవలయును? ఈ పర్ణశాలా నిర్మాణకౌశలమును నెంతగాఁ గొనియాడవలయు"నని శ్రీరామచంద్రమూర్తిచేఁ, ద్రిజగత్పూజ్యునిచేనుతింపఁబడిన లక్ష్మణుని

పవిత్రజీవిత చారిత్రము మనకుఁ బరనార్థమగుట నిస్సందే. హామకదా ?

—♦ ఉపసంహారము ♦—

అరణ్యవాసమందునను, సాకేతనగరంబునందునను శ్రీరామచంద్రుండు ధర్మాధర్మ విచక్షణశీలుఁడై ప్రపంచ పరిపాలనముఁ జేయుచుండ నొడలు దాచుకొనక శ్రీరామచంద్రుని సభాప్రదేశమునకుఁ గావలిఁడై వచ్చిపోయెడివారి నాదరించుచుండెనని మీరీవఱలోఁ దెలిసికొనియే యున్నారు.

శ్రీరామచంద్రుం డవతారమును బరిసమాప్తి నందింపవలసిన కాలమైనది. దాశరథి అవతారమూర్తియే యయ్యును, బరాత్పరుఁడే యయ్యును, లోకానుసరణముగ నడుచుకొనుట విధిగాన, యముని దర్శింపక తప్పినదికాదు. ఆ సమయంబున లక్ష్మణుఁడు సభామందిర ద్వారముకడఁ గావలిఁడు. లక్ష్మణుని యనుమతిచే యముండు శ్రీరాముని దర్శించి యేకాంత సంభాషణమున కవకాశముఁ గోర రాముండు లక్ష్మణుని బిలిచి లోనికేరిని రానీకుండునటులఁ గట్టికట్టడి నొనర్చెను.

లోపల సంభాషణముజరుగుచున్నది. ఈసమయముననే దుర్వాసుండు విచ్చేసి లోనికరుగుటకై లక్ష్మణుని నిర్బంధపఱచెను. లక్ష్మణుండు నిరాకరించెను. "లోనికరుగనిచ్చితివా !

పరియేఁ లేకున్న వంశమంతయు నాశమగునటుల శపింతు" నని దారుణముగాఁ బలికెను. "అన్నగారి యాజ్ఞ నుల్లంఘించినందుల కే నొక్కఁడనే యన్నగారి యాగ్రహంబునకుఁ బాత్రుండ నయ్యెద. వీని నిరాకరించి వంశనాశమున కేనేలఁగారణుఁడఁ గావలయు" నని నిశ్చయించి దుర్వాసునకు లోనికరుగ ననుజ్ఞ నొసంగెను. దుర్వాసునిఁ జూచి యముండంతర్ధానమయ్యెను. వీని రాకకుం గతం బెఱింగి యభీష్టమును నెరవేర్చి సాగనంపిన యనంతరమున శ్రీరాముండు లక్ష్మణుని బిలిచి" యావఱ కెన్నండు నామాట జవదాఁటనివాఁడవు; నేఁడు నా యాజ్ఞఁ దృణప్రాయముగాఁ జూచితివి. కాన నింక నీమొగంబుఁ జూడ రాదని తీవ్రముగాఁ బలుక నన్నగారిచే నెన్నఁడును నిట్టి మాట ననిపించుకొని యెఱుంగని లక్ష్మణుండు పరాభవాన్వితుఁడై యిఁక నన్నగారి మొగంబుఁ జూడలేక వెంటనే వెడలి సరయూనది యందు మునింగి యాదిశేషుఁడయ్యెను. తమ్ముని వియోగంబును భరియింపఁజాలక శ్రీరాముండును నానది యందే మునింగి విష్ణువయ్యెను. క్రమక్రమముగా నెల్లవాఱును దమ పూర్వ జన్మముల నందిరి.

సకల జగదాధారుండగు పరాత్పరుండు మన మన కర్మానుసరణముగ నాయా సందర్భోచితముఁగ, నపారకరుణారసార్ద్రమానసుండయి మనల కీమానవజన్మం బొసంగినందుల కెటుల నా దయామయుని దృష్టిఁబఱుపఁ గలుగుదుమా

ముని యెప్పటికప్పు డారాటపడుచు, జననీజనకుల యాజ్ఞల శిరసావహించుచు, గురువులయొద్ద నభ్యసించిన విద్యల సద్వినియోగముఁ జేయుచు, స్వార్థపరత్వమును నిరసించుచు, భూతదయ ననుష్ఠించుచుఁ, బెద్దలయెడ విధేయతను బ్రకటించుచు, విశ్వసేవావ్రతదీక్షాపరాయణత్వమును జాఁటుచు, ఋజుమార్గప్రవర్తనముచు గౌరవించుచు, నిట్టి మహాపురుషుల దివ్యచారిత్రములఁ దలఁచుగాఁ బఠించుచు, వారి నాదర్శకులుగాఁ బరిగణించుచు, సాటివారికి హితంబుఁ గఱపుచుఁ, దమ్ము నమ్మిన వారిఁ గనిపెట్టుచుఁ, గష్టసుఖముల సమముగాఁ బాటించుచు, నహింసావ్రతావలంబకులగుచు; స్వమతాచారములయెడ శ్రద్ధాభక్తులఁ జూపుచు; శరీరములకుఁ దగిన వ్యాయామమొసంగుచు, దానధర్మకలితులగుచుఁ, బారమార్థిక చింతతో విహరించుచుఁ, దలంచిన కార్యములు మంచివియైనచోఁ బట్టుదలతోఁ గార్యసాఫల్యమగుదాకఁ గష్టించుచుఁ, బరనారీమణులయెడ సోదరత్వమును గనఁజేయుచుఁ; బ్రతిఫలాపేక్షారహితులై భగవంతునిఁ బూజించుచుఁ, యుక్తాయుక్తవిచారణసేయుచు, నిరాడంబరవృత్తి నవలంబించుచుఁ; దురాచారపరాయణులగువారికి దూరముగాఁ దొలఁగుచుఁ; విమలమతులై, విజ్ఞానదక్షులై, దృఢప్రతిజ్ఞులై, దేశసేవాధురంధరులై, భక్తిపరులై విలసిల్లుచు మిమ్ములఁ గనిన తల్లిదండ్రులకును, విజ్ఞానప్రదాయకులగు గురువులకును, మీ ప్రవర్తనముచేత, మీ బుద్ధికౌశలముచేత

మీ మనోనిశ్చలత్వముచేత, మీ శాంతిశమదమాది సద్గుణంబులచేత నెనలేని కీర్తిఁ దెచ్చిపెట్టుచు, మీ యశోలతికను దశదిశలఁ బ్రాకింపఁ జేయుదురుగాక యని మా యాశయము.

సంపూర్ణము.



ఏలూరు శ్రీ పాండురంగ ముద్రాక్షరశాలా ముద్రితము.